వైభవం.. దసరా ఉత్సవం

కడప సెవెన్‌రోడ్స్ : దసరా ఉత్సవాలలో భాగంగా మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా దాదాపు అన్ని అమ్మవారి ఆలయాలలోనూ మహిషాసుర మర్దిని అలంకారం చేశారు. కడప రాయుడు దేవుని కడప శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామిని సర్వభూపాల వాహనంపై కొలువుదీర్చగా, మాడవీధుల్లో భక్తులను కరుణించారు. బాలపోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి మహిషాసురమర్దిని అలంకారం నిర్వహించారు. గడ్డిబజారు శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో స్వామి వారికి శ్రీకాళీయ మర్దన అలంకారం, శ్రీ కామకోటి కళాంబదేవిని శ్రీ మహిషాసుర మర్దినిగా, బాల పోలేరమ్మను శ్రీ మహిషాసుర మర్దినిగా, భావనరుషి ఆలయంలో అమ్మవారికి శ్రీ మహిషాసుర మర్దిని అలంకారం నిర్వహించారు. అలాగే శ్రీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో శ్రీ మహిషాసుర మర్దినిదేవిగా తీర్చిదిద్దారు. శ్రీ విజయదుర్గాదేవిమాతను సిద్ధిధాత్రిదేవిగా అలంకరించారు. లలితాంబిక ఆలయంలో అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా కొలువుదీర్చారు. అదేవిధంగా వైఎస్సార్ కాలనీలో అంకాలమ్మ తల్లీ శ్రీ దుర్గాదేవిగా, నాగరాజుపేటలోని శ్రీ రాజరాజేశ్వరీదేవి ఆలయంతోపాటు శంకరాపురంలోని విజయదుర్గాదేవి అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దినిగా అలంకరించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు ఆలయాలకు తరలివెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో..

కడప నగరం బిల్టప్ సమీపంలోని ఆచార్ల కాలనీలో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి రోజు అమ్మవారికి విశేష పూజలు, కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. జగన్మాతకు ఒక్కో రోజు ఒక్కో అలంకరణ చేస్తున్నారు. అమ్మవారు బాలత్రిపుర సుందరిదేవి, గాయత్రీదేవి, అన్నపూర్ణదేవి, లలిత త్రిపుర సుందరిదేవి, మహాలక్ష్మీదేవి, మహా చండీదేవి, శ్రీ సరస్వతిదేవి, విజయదుర్గాదేవి, మహిషాసురమర్దిని తదితర అలంకారాల్లో దర్శనమిచ్చి అనుగ్రహిస్తున్నారు. శ్రీ సరస్వతిదేవి అలంకారం రోజు ఎదురూరు బ్రహ్మయ్య ఆచారి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఆలయానికి ఆచార్ల కాలనీతో పాటు సమీప ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అమ్మవారిని దర్శించుకుని తమను చల్లంగా చూడాలని వేడుకుంటున్నారు.

రాహుకాల పూజలు

కడప నగరంలోని శ్రీ విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం రాహుకాల పూజలు నిర్వహించారు. దుర్గాష్టమి కావడం వల్ల ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కళకళలాడింది. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాహుకేతు పూజలు నిర్వహించారు.


శ్రీ మహిషాసుర మర్దినిగా నదివీధి గంగమ్మ


సర్వభూపాల వాహనంపై శ్రీనివాసుడు


సిద్ధిదాత్రిగా శ్రీ విజయదుర్గమ్మ


శ్రీ మహిషాసుర మర్దినిగా లలితాంబిక అమ్మవారు


కడప నగరం ఆచార్ల కాలనీలో సరస్వతిదేవి అలంకారంలో అమ్మవారు


సరస్వతి మాత పూజ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు


నాగరాజుపేటలో శ్రీ మహిషాసురమర్దినిగా శ్రీ రాజరాజేశ్వరీదేవి


శ్రీకాళీయ మర్దన అలంకారంలో సత్యదేవుడు


మహిషాసుర మర్దినిగా కామకోటి కళాంబదేవి


విజయదుర్గ అమ్మవారికి ఫలార్చన


మహిషాసుర మర్దినిగా బాలపోలేరమ్మ

క్లుప్తంగా

ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి


కొత్తగా డీఎస్సీకి ఎంపికైన ఉపాధ్యాయులతో యూటీఎఫ్ నాయకులు

కడప ఎడ్యుకేషన్: జిల్లాలోని వివిధ కేజీబీవీలలో పనిచేస్తూ 2025 మెగా డీఎస్సీ ఎగ్జామ్ రాసి మెరిట్ సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయినిలను యూటీఎఫ్ కడప జిల్లా శాఖ అభినందించింది. మంగళవారం సాయంత్రం కడప యూటీఎఫ్ భవన్‌లో జరిగిన సమావేశంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ దీక్షతో ఒకవైపు విధులు నిర్వహిస్తూ మరొకవైపు పట్టుదలతో డీఎస్సీ పరీక్షల్లో ప్రతిభను చాటి పాఠశాల సహాయకులుగా ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. జిల్లాలోని వివిధ కస్తూర్బా పాఠశాలలు చాపాడు నుండి ప్రసన్నలక్ష్మి, కోడూరు నుండి మమోల, పెద్దముడియం నుండి మేరమ్మ, ఓబులమ్మ, గంగా శిరీష, మైదుకూరు నుండి హరిత, జమ్మలమడుగు నుండి కళావతి, గీత, వేముల నుండి నాగమల్లేశ్వరమ్మ, వల్లూరు నుండి పున్నమ్మ డీఎస్సీ లో మెరిట్ సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఏడీ దేవదత్తం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కడప జిల్లా కార్యదర్శిగా కొర్రపాటి కంభగిరి

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామానికి చెందిన కొర్రపాటి కంభగిరిని బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈయన బీజేపీ పార్టీలో గత కొంతకాలంగా వివిధ పదవులు చేపట్టి పార్టీకి అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. ఈయన కృషిని గుర్తించి ఈ పదవిని కట్టబెట్టారు.

చిన్నారుల్లో దైవ భక్తి పెంపొందించాలి


ర్యాలీగా వెళుతున్న చిన్నారులు, చర్చిపెద్దలు

కడప కోటిరెడ్డిసర్కిల్ : పిల్లలకు చిన్ననాటి నుంచే దైవభక్తి, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించాలని బేతేలు ప్రార్థనామందిరం దైవ సేవకులు సీహెచ్ జేసుదాస్, క్రైస్తవ పెద్దలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రకాశ్‌నగర్‌లోని బేతేలు ప్రార్థనామందిరంలో ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు విరామ బైబిల్ పాఠశాల తరగతులు నిర్వహించారు. కార్యక్రమ ముగింపు సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దాదాపు 400 మందికి పైగా చిన్నారులు ఈ విరామ బైబిల్ పాఠశాలలో ఏసుక్రీస్తు గురించిన సందేశాలు అభ్యసించారన్నారు. అనంతరం ప్రకాశ్‌నగర్ కట్ట మీదుగా పూలంగళ్ల సర్కిల్, విశ్వేశ్వరయ్య సర్కిల్ మీదుగా చర్చి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు అజరయ్య, ప్రసాద్, ఆనంద్, శేఖర్, ఎస్.దానం, రవీంద్రనాథ్‌రెడ్డి, మోజెస్, పుష్పరాణి, సరలమ్మ, కరుణమ్మ, హెలీనా పాల్గొన్నారు.

ముగిసిన మేళా

కడప అర్బన్: గ్రామీణ్ భారత్ మహోత్సవ మేళా కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. గత వారం రోజులుగా కడప కళాక్షేత్రంలో నాబార్డ్ సహకారంతో దాస్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మేళా నిర్వహించారు. వారం రోజులు పూర్తయిన సందర్భంగా ముగింపు కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం విజయ విహారి హాజరై మాట్లాడారు. ఈ మేళాను పర్యవేక్షించినందుకు ఓబుల దాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

ఉల్లి రైతులపై వివక్ష తగదు

కడప వైఎస్ఆర్ సర్కిల్: జిల్లాలో 15 వేల ఎకరాలకు పైగా ఉల్లి సాగు చేశారని, జిల్లా ఉల్లి రైతులపై వివక్ష చూపడం సరికాదని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉల్లి సాగు చేసే ప్రధాన జిల్లాలు, కర్నూలు, కడప ఈ రెండు జిల్లాలలో ఎక్కువ సాగు చేస్తారన్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఉల్లి ధరలు తీవ్రంగా పడిపోయాయని.. ప్రభుత్వం క్వింటా 1200 రూపాయలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేస్తామని చెప్పి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా రైతులను నట్టేట ముంచిందన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులను ఆదుకోవాలనే ఆలోచన చంద్రబాబు ప్రభుత్వానికి లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా తప్పించుకునేందుకు విపత్తు సహాయం కింద ప్రతి ఉల్లి రైతుకు హెక్టారుకు 50 వేల రూపాయలు ఇస్తామని అసెంబ్లీలో చెప్పారు . అదికూడా ఇప్పుడు కేవలం కర్నూలు జిల్లాకు మాత్రమే అని అనడం ఏమిటని ప్రశ్నించారు. కడప జిల్లాలో ఉల్లి రైతులు లేరా... ఉల్లి సాగు చేయలేదా.. అని ప్రశ్నించారు.

సీసీ కెమెరాల పనితీరుపై ఆరా

కడప సెవెన్‌రోడ్స్ : కడప శిల్పారామాన్ని రిమ్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన శిల్పారామం పరిపాలన అధికారితో మాట్లాడుతూ సీసీ కెమెరాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే కొన్నిచోట్ల సీసీ కెమెరాలను అమర్చాలని సూచనలు చేశారు. అలాగే శిల్పారామం సెక్యూరిటీ సిబ్బందిని పెంచుకోవాలని పరిపాలన అధికారికి సూచించారు. అనంతరం సాంస్కృతిక కళావేదికపై మిస్సా మూవీ వారి సహకారంతో కడప నగరానికి చెందిన కిషోర్ డాన్స్ అకాడమీ విద్యార్థులు చేసిన పల్లె జానపదాలు, శాస్త్రీయ, సినీ నృత్యాలు ప్రేక్షకులను అలరింపజేశారు. ఈ కార్యక్రమాలను శిల్పారామం పరిపాలన అధికారి కృష్ణ ప్రసాద్ పర్యవేక్షించారు.


శిల్పారామం సిబ్బందికి సూచనలు ఇస్తున్న సీఐ రామకృష్ణారెడ్డి

ఘన సన్మానం


పదవీ విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ మురళీయాదవ్ దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ

కడప అర్బన్: క్రమశిక్షణ, అంకిత భావంతో 39 సంవత్సరాల పాటు జిల్లా పోలీస్ శాఖకు నిర్విరామంగా సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్.ఐ గా విధులు నిర్వర్తిస్తూ సెప్టెంబర్ నెలాఖరున పదవీ విరమణ పొందిన మురళీ యాదవ్ ను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందచేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ మురళీ యాదవ్ తన సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా విజయవంతంగా విధులు నిర్వర్తించడం సంతోషకరమన్నారు. అదనపు ఎస్పీ (పరిపాలన) కె.ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎస్.సుధాకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ నాయక్, ఏ.ఓ కె.వెంకటరమణ, ఆర్.ఐ లు శివరాముడు, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.బి ఎస్ఐ మురళి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఈ.సి మెంబర్ ఏప్రిన్ పాల్గొన్నారు.

లీకేజీతో వృథా అవుతున్న నీరు

కడప కార్పొరేషన్: కడప నగరంలోని చిన్నచౌకులో సుశాంత్ మోటెల్స్ ప్రక్కనున్న పెట్రోల్ బంకు ఎదురుగా కడపకు వచ్చే మార్గంలో లీకేజీ వల్ల నీరు వృథాగా ప్రవహిస్తోంది. ఇక్కడ పైపులైన్ లీకేజీ అయ్యిందా, కనెక్షన్ వల్ల ఇలా జరిగిందా అనేది తెలియడం లేదు. చాలా రోజులుగా నీరు వృథాగా ప్రవహిస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. నగరపాలక సిబ్బంది ఈ లీకేజీని పరిశీలించి నీటి వృథాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.



IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA

E.A.No.73 /2025
E.P.No. 81 /2024
O.S.No.83 /2015

Shaik Rahamath Basha, son of late Shaik Chand Basha, aged 39 years, Business, residing at Door No. 6/201, Ravindra Nagar, Kadapa City ... Petitioner/Claimant

Vs.

6. S. Naseena, wife of late S.Mohammad Hussain, aged about 42 years, Housewife,
7. Kum. S.Kousar, daughter of late S.Mohammad Hussain, aged about 31 years,
8. Kum. S.Rizwani, daughter of late S.Mohammad Hussain, aged about 29 years,
9. Kum. S.Jeelani, daughter of late S.Mohammad Hussain, aged about 28 years,
10. Kum. S. Rasheeda, daughter of late S.Mohammad Hussain, aged about 27 years,
11. S.Mohammad, son of late S.Mohammad Hussain, aged about 19 years, The respondents No.6 to 11 are doing business at Jam Jam Ready Mades, Afzal Khan Plaza, Y.V.Street, Kadapa City, residing at Door No.13/494, Y.V.Street, Kadapa City ... Respondents/J.Drs

NOTICE TO RESPONDENTS No.6 TO 11

ఇందుమూలముగా రెస్పాండెన్స్ No. 6 నుండి 11 వరకూ అయిన మీకు తెలియజేయడం ఏమనగా క్లైమంట్ (Claimant) మీ పై Claim Petition దాఖలు చేసి ఉన్నారు. సదరు Claim Petition E.A.No. 73/2025 మీ నోటీసుకు గాను 16-10-2025వ తేదీన వాయిదా వున్నది. కావున మీరు 16-10-2025వ తేదీన ఉ: 10:30 AM పై తెలిపిన మహారాజా శ్రీ కోర్టు నందు స్వయముగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏటువంటి అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను లేనిచో రాజా శ్రీ కోర్టు వారు పరోక్షముగా తీర్మానించబడును అని ఇచ్చిన నోటీసు.

// BY ORDER OF THE COURT //
M. HARI GANESH,
Advocate for the Claimant,
Kadapa City. Cell No. 93904 75884.